2

# ఒకానొకరు నిన్ను ప్రేమిస్తున్నారు

నీవు ఏమి చేయాలి అనేదానిమీద ఈ ప్రచురణ నొక్కి చెప్పడం కాదు, కాని మనం ఏమి చేసినా దేవుడు మన కొరకు చేసిన దానితో సరిపోల్చబడుతుందనే భావనతో నేను విడిచిపెట్ట కోరడంలేదు. ఈ పాఠం దేవుని ప్రేమపై చర్చించబడింది. ఈ అంశాన్ని యిది అయిపోయేలా చేయకపోయినా, కనీసం యిది ఉత్సాహపూరితమైన ఆ అంశాన్ని పరిచయం చేస్తుంది.

## పాపములో నశించిపోవడం

మన పట్ల దేవుని యొక్క ప్రేమను అభినందించడానికి గాను, ఆ ప్రేమ యొక్క అవసరతను మనం మొదటిగా చూడవలసియుంటుంది. దేవుడు తన ప్రేమను కనుపరచక ముందు, మానవాళి పాపములో నశించినవారై – నిరీక్షణలేని నిస్సహాయ స్థితిలో నిలిచి యున్నారు.

"పాపంలో నశించిపోవడం" అని నేనన్నప్పుడు, వ్యక్తిగతమైన పాపాన్ని గూర్చి మాట్లాడుతున్నాను గాని, ఆదాము పాపాన్ని గురించి కాదు. ఆదాము యొక్క పాప దోషంతో శిశువు జన్మించాడని కొందరంటారు. అయితే, బైబిలు మాత్రం శిశువు పవిత్రుడు గాను, పరిశుద్ధుడు గాను జన్మించినట్టు తెలుపుతోంది. ప్రభువైన యేసు యిలా అన్నారు, "–మీరు మార్పునొంది బిడ్డలవంటి వారైతేనే గాని పరలోకరాజ్యములో ప్రవేశింపరని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" (మత్తయి 18:3). మరల పిల్లలను సూచించుతూ, "పరలోకరాజ్యము ఈలాటివారిదని" ఆయన తెలిపారు (మత్తయి 19:14).

ప్రతి మనిషి తన పాపమునకు తానే బాధ్యుడైయున్నట్టును – తన తండ్రి పాపానికి కాక తన సొంత పాపాన్ని బట్టి శిక్షింపబడతాడని ప్రవక్తయైన యెహెజ్కేలు నొక్కి వక్కాణించాడు:

> పాపము చేయువాడే మరణము నొందును; తండ్రియొక్క దోష శిక్షను కుమారుడు మోయుటలేదని కుమారుని దోష శిక్షను తండ్రిమోయడు, నీతిపరుని నీతి ఆ నీతిపరునికే చెందును, దుష్టుని దుష్టత్వము ఆ దుష్టునికే చెందును (యెహెజ్కేలు 18:20).


నీ తండ్రి యొక్క పాప ఫలితాన్ని నీవు స్వతంత్రించుకోవచ్చు గాని, నీ తండ్రి యొక్క దోషాన్ని నీవు స్వతంత్రించుకోలేవు[1] ఆదాము పాపము యొక్క ఫలితాన్ని మనం అనుభవిస్తాం. భౌతిక మరణం (ఆది. 3:3) – కాని అతని పాప దోషాన్ని మనం స్వతంత్రించుకోం.

మనం పవిత్రంగాను, పరిశుద్ధంగాను జన్మించాం. మనకు వయస్సు వచ్చిన తరువాత తప్పు ఒప్పులను గూర్చి మనం నేర్చుకుంటాం. మనం తప్పుచేయ కోరుకుంటే, అది

పాపము. మనం కడకు మన పాపములకు బాధ్యులమై నిలుస్తాం. పాపముల విషయమై “లెక్క చెప్పవలసిన వయస్సు,” తర్ఫీదు, స్వభావము, పూర్వ చరిత్ర అనే వాటినిబట్టి వివిధ ప్రజలకు వివిధములైన వయస్సుల్లో వస్తుంది. యూదులు ఆ వయస్సును పదమూడు సంవత్సరాల ప్రాయంగా నిర్ణయిస్తారు,[2] కాని వ్యక్తినిబట్టి కొద్ది సంవత్సరాలు మార్పుగా ఉండవచ్చు.


అలాగున, పసిబిడ్డగా ఒక వ్యక్తి చనిపోకుండ ఉన్నట్టయితే, అతడు పాపం చేస్తాడు గనుక అతడు పాపియై ఉంటాడు. “నీతిమంతుడు లేడు, ఒక్కడును లేడు; … అందరును పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు” (రోమా 3:10, 23).

“పాపమనే” మాటను మనం నిర్వచించాలి. “పాపము” అనే పదం “గురి తప్పుట” అని అర్థమిచ్చునట్టి గ్రీకు పదంనుండి వచ్చింది. ఒక గ్రీకు విలుకాడు గురిని తప్పినప్పుడు, అతడు “పాపము చేసినట్టు” చెప్పబడతాడు. దీనికి ఆత్మసంబంధమైన సమాంతరాన్ని గీస్తే, ఆ “గురిని” దేవుని చిత్తముగా ఎంచు. రోమా 3:23 “అందరును పాపము చేసి, దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారని” తెలుపుతుంది.[3]




“పాపానికి” బైబిల్లో ఉపయోగింపబడిన మరో పదం “అపరాధము.” మన గత పాఠంలో, “అతిక్రమములను బట్టి” (గలతీ. 3:19) ధర్మశాస్త్రము యివ్వబడినదని గుర్తించాం. గ్రీకు పదంవలెనె అతిక్రమము అంటె “దాటి పోవడం.”[4] ఈ భావనను సూచించేది 2 యోహాను 9ఎ: “క్రీస్తు బోధయందు నిలిచియుండక దానిని విడిచి ముందునకు సాగు ప్రతివాడును దేవుని అంగీకరింపనివాడు …” (KJV). “క్రీస్తు బోధయందు నిలిచియుండక దానిని విడిచి బహు దూరము పోవువాడు … .”

విలుకాని ఉదాహరణను కొనసాగించినట్లయితే, అతిక్రమము అనేది గురిని దాటి వెళ్లడంగా మనం ఆలోచింపవచ్చు – దేవుని చిత్తాన్ని దాటి వెళ్లడమైయుంటుంది.



"చేయనివి మరియు చేసేవి" అని పాపాలను గూర్చి జనులు కొన్ని సార్లు అంటూ ఉంటారు. "విడువబడిన పాపము" అనేది – చేయవలసినది చేయకపోవడం (దేవుడు ఎదురు చూచిన వాటికి లోపించడం). "చేసిన పాపాము" అనేది చేయకూడనిది చేయడాన్ని సూచిస్తుంది (దేవుడు మనకొరకు నియమించిన హద్దులను దాటిపోవడం).[5]

"పాపము"నకు మరొక పర్యాయ పదం "అతిక్రమము."[6] యాకోబు 3:6 "పాప ప్రపంచము"ను గూర్చి మాట్లాడుతుంది. "అక్రమము" అని తర్జుమా చేయబడిన పదం, అన్యాయమనే భావాన్ని దానితో కొనిపోతుంది. యెషయా 53:6 అక్రమమనే దాన్ని వ్యక్తపరచుతుంది: "మనమందరము గొర్రెలవలె త్రోవ తప్పిపోతిమి, మనలో ప్రతివాడును తనకిష్టమైన త్రోవకు తొలిగెను; యెహోవా మన యందరి దోషమును అతనిమీద మోపెను." "తనకిష్టమైన త్రోవకు తొలిగెను" అనే ప్రయోగాన్ని గమనించు: దేవుని మార్గానికి బదులుగా ఒకడు తన సొంత మార్గంలో పయనిస్తున్నట్లు అది సూచిస్తుంది. విలుకాని ఉదాహరణకు దీన్ని మనం వర్తింపజేసినట్టయితే, ఆ విలుకాడు తన బాణాన్ని విసరడానికి గురితో పని లేకుండనే షూట్ చేశాడు.



కొంతమంది ప్రజలైతే దేవుని ఆనందింపజేయ "ప్రయత్నించి" విఫలమవ్వడం కాదు. వారి సమస్య ఏమంటే, వారు దేవునికి లోబడతారా లేదా అనే విషయమే పట్టించుకోరు. వారు ఎలా జీవించగోరతారో అలాగే జీవిస్తారు. వారు బిరుసుగా తమ మార్గంలోనే పయనిస్తారు.

పాపంచేసే ఈ విధానాలను గురించి ఆగి ఆలోచించు: మనం చేయవలసిన దానిని చేయక తప్పి పోవడం, తప్పు అని మనం ఎరిగిన దానిని జరిగించడం, దేవుని చిత్తాన్ని సంపూర్ణంగా నిర్లక్షపెట్టడం. దానికి తోడు, మనం ఏమి జరిగిస్తామో దానితో మనం పాపం చేస్తామనేది వాస్తవం (యాకోబు 4:17), మనం చెప్పేదానివలన (మత్తయి 12:37), మనం యోచించేదానివలన కూడా పాపం చేస్తాం (మత్తయి 15:19). ఇదంతా చేర్చి, ఈ సత్యాలు మన సొంత జీవితాలకు ఎలా వర్తిస్తాయో ఆలోచించు:

- నీవు చేయవలసింది చేయకుండ తప్పిపోయావా?
- నీవు మాట్లాడకూడని సంగతులు ఎప్పుడైనా మాట్లాడావా?
- దేవుని చిత్తానికి వ్యతిరేకంగా నీవెప్పుడైనా ఆలోచనలు చేశావా?

సంక్షిప్తంగా చెప్పాలంటే, పాపివని అంగీకరించడానికి నీవు సిద్ధంగా ఉన్నావా? నీవు నశించిన స్థితిని అంగీకరించేవరకు, రక్షింపబడడానికి నీవు సిద్ధంగాలేవు.

నీ పాపపు స్థితిని నీవు ఒప్పుకొనడం ప్రాముఖ్యం. అంతేకాదు, నీ పాప దోషాన్ని తొలిగించుకొనడానికి నీవు చేయగలిగింది ఏమీ లేదు అన్న వాస్తవాన్ని గ్రహించడం కూడా ప్రాముఖ్యమే. సాధారణంగా ఉన్న ఒక అపార్థమేమంటే – తన జీవితంలో ఒకనికి చెడ్డకంటే మంచి ఎక్కువ ఉన్నట్టయితే, మంచి చెడ్డను కప్పివేస్తుంది అనేది. దురదృష్టవశాత్తు ఎంత మొత్తం మంచియైనా సరే మనం దేవునికి అవిధేయులమయ్యాము అనే వాస్తవాన్ని పరిహరించలేదు.

నీవు నీ అప్పులు చెల్లించడం మాని నీ ఋణాన్ని భయంకరమైనదిగా పెంచుకున్నావని ఊహించు. ఒక రోజున, "ఇది బుద్ధిహీనమైన సంగతి, ఇక యిక్కడనుండి వచ్చే ప్రతి బిల్లును చెల్లిస్తానని" తీర్మానించుకున్నావ్. ఈ నీ తీర్మానాన్ని ప్రతి సంవత్సరం నమ్మకంగా కొనసాగిస్తున్నావనుకుందాం. ఇది పొగడదగినదే ... కాని నీవు ఆరంభించిన అప్పు సంగతి ఏమి? ప్రస్తుతపు ఋణాలను చెల్లించడం అనేది గత ఋణాన్ని తుడిచివేయలేదు సుమీ.

అలాగే, నీవు మేలు చేసినప్పుడు అది కొనియాడదగిందే, కాని నీవు అలాగు "చేయవలసియుంది" అని బైబిలు బోధిస్తుంది (లూకా 17:10 చూడు). ఇంతకుముందును నీవు "ఏమి చేయవలసియుండిందో" దానిని పరిహరించడానికి వేరే మార్గం నీకు లేదు.

మనం దేవునికి అవిధేయులమైయున్నందున, మన పాపమునకు మనం దేనికి పాత్రులమైయుంటాం? బైబిలు దీని విషయంలో స్పష్టంగా ఉంది: "పాపమువలన వచ్చు జీతము మరణము ..." (రోమా 6:23ఎ). "మరణము" బైబిల్లో ఉపయోగించిన దానికి ఎడబాటు అనే భావం గుప్తమైయుంది. శరీరంనుండి ప్రాణం వేరవ్వడం భౌతికమైన మరణం (యాకోబు 2:26 చూడు). ఆత్మసంబంధమైన మరణం నరుడు దేవునినుండి ఎడబాటవ్వడం – పాపమునుబట్టి (యెషయా 59:1, 2 చూడు). నిత్య మరణమంటే దేవునితో శాశ్వతంగా ఎడబాటవ్వడం (2 థెస్స. 1:9).

మన జీవితంలోని పాపము ఆత్మసంబంధమైన మరణాన్ని తెస్తుంది (ఎఫెసీ. 2:1). ప్రభువైన యేసు రక్తంచేత అది తొలిగించబడకపోతే, ఆ పాపము నిత్య మరణంగా పరిణమిస్తుంది (ప్రకటన 20:14, 15). వారు తమ పాపంలోనే చస్తే, తానెక్కడికి వెళ్లుతున్నాడో జనులు అక్కడికి రాలేరని క్రీస్తు ప్రభువు సెలవిచ్చారు (అంటే, పరలోకానికి; యోహాను 8:24; 14:2–6).

లోకానికి అనేక అవసరాలున్నాయి: శాంతి, రాచపుండు యొక్క నివారణ, ఆకలి బాధితులను పోషించడంలాంటివి ఉన్నాయి. అయినా, లోకం యొక్క అతి గొప్ప అవసరం, దేవుని కొరకైన అవసరం. తాను పాపియని, తన్ను తానే రక్షించుకోలేడని నరుడు అంగీకరించే పర్యంతం, తన ఆత్మకు ఎలాటి నిరీక్షణా లేదు. నీ నశించిన స్థితిని నీవు అంగీకరించేవరకు, నీవు రక్షింపబడడానికి సిద్ధంగా లేవని నేను మరలా అంటున్నా.

రక్షణ కొరకైన నీ అవసరతను నీవు గ్రహించియున్నట్టయితే, చదువుకొంటుపో.

## కృప చేతనే రక్షణ

"ఆశ్చర్యకరమైన కృప" అనే ప్రసిద్ధిగాంచిన పాటపాడే అనేకులకు "కృప" అంటే

ఏమో తెలియదు. “కృప” అని తర్జుమా చేయబడిన మాట “ఈవి” అనే దానితో సంబంధం కలిగియుంది. “కృప” “ఈవి”గా యివ్వబడిన దానిని సూచిస్తుంది – మరో విధంగా చెప్పాలంటే – సంపాదించుకొననిది. “కృపను” కొన్నిసార్లు “అయోగ్యులకు చూపే దయ” అని నిర్వచింపబడుతుంది. “నీకు కావలసింది, నీవు పొందదగింది కాదు” అనే నిర్వచనాన్ని నేను యిష్టపడతాను.

మనము పాపులమైనందున, మనకు రక్షణ అవసరమే, కాని రక్షింబడడానికి మనం తగినవారము కాము. అందువలన, నీవు రక్షింపబడాలంటే, అది కేవలం దేవుని కృపవలన మాత్రమే. క్రైస్తవులు “కృపచేత” రక్షింపబడినవారని ఎఫెసీ. 2:8 మరియు యితర లేఖనాలు నొక్కి పలుకుతున్నాయి.

దేవుని కృప యొక్క అత్యున్నతమైన ప్రత్యక్షత తన కుమారుని కరుణాధారంగా అనుగ్రహించడమే. ఉల్లేఖించబడిన ఈ వచనాన్ని నీవు వినియుండవచ్చు: “దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను” (యోహాను 3:16). దేవుడు లోకాన్ని ఎంతో ప్రేమించాడు – దేవుడు నిన్ను ఎంతగానో ప్రేమించి, తన కుమారుడు నీ కొరకు చనిపోయేలా ఆయన యిష్టపడ్డాడు. నాకు ముగ్గురు కుమార్తెలు యిద్దరు మనుమ సంతానం ఉంది, కాని వారిలో ఎవరిని యివ్వడానికి నేను యిష్టపడను. దేవునికి ఒకే ఒక కుమారుడున్నాడు, అయితే ఆయనను మనకొరకు అప్పగించాడు.

పౌలు యిలా వ్రాశాడు, “ఏలయనగా మనమింక బలహీనులమై (నిస్సహాయులమై) యుండగా, క్రీస్తు యుక్తకాలమున భక్తిహీనులకొరకు చనిపోయెను … అయితే దేవుడు మనయెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు; ఎట్లనగా మనమింకను పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను” (రోమా 5:6–8).

ప్రభువైన యేసు ఈ లోకానికి అనేక కారణముల నిమిత్తము అవతరించాడు: దేవుని గూర్చి ఉపదేశించడానికి (యోహాను 3:2), జనులకు సహాయం చేయడానికి (మత్తయి 20:28), మనం అనుసరించేలా పరిపూర్ణ మాదిరిని ఉంచడానికి (1 పేతురు 2:21). ఏదియెలాగున్నా, అతి ప్రాముఖ్యమైనది, “నశించిన దానిని వెదకి రక్షించడానికి” ఆయన వచ్చాడు (లూకా 19:10). ఆ ఉద్దేశాన్ని నెరవేర్చడానికి గాను, ఆయన సిలువలో మరణించవలసి వచ్చింది: “… రక్తము చిందింపకుండ పాపక్షమాపణ కలుగదనియు సామాన్యముగా చెప్పవచ్చును” (హెబ్రీ. 9:22).

ప్రభువైన యేసు తన రక్తాన్ని చిందించకపోతే పాపక్షమాపణ ఎందుకు కలుగదు? ఆ ప్రశ్నకు జవాబు దేవుని స్వభావంలో యిమిడియుంది. మనం దేవుని పరిపూర్ణంగా అర్థం చేసికోలేము,[7] గనుక ఆయన ఆలోచనలను, ఆయన ఉద్దేశాలను పూర్ణంగా గ్రహించలేం (1 కొరింథీ. 2:16) – సిలువకు సంబంధించిన అంశాలతో పాటు. అయినా ఈ ప్రశ్నను యింకా ఆలోచించడంలో విలువ ఉంది.

ఈ తలంపులను ఆలోచించు: దేవుడు న్యాయవంతుడైన దేవుడు (కీర్తన. 89:14). పరిశుద్ధ దేవుడుగా ఆయన పాపాన్ని సహించలేడు (యెషయా 6:3); న్యాయవంతుడుగా

ఉండాలంటే, ఆయన పాపానికి శిక్ష విధించాలి. దానితోపాటు దేవుడు ప్రేమామయుడైన దేవుడైయున్నాడు అందుకు మనం కృతజ్ఞులమై ఉండాలి (1 యోహాను 4:8). ఆయన కేవలం న్యాయవంతుడైన దేవుడు మాత్రమే అయ్యుంటే, మనమందరం నశించిపోయి ఉండేవారమే, ఎందుకంటే మనమందరం పాపం చేశాం గనుక. ప్రేమామయుడైన దేవుడుగా, ఎవడును నశింపవలెనని ఆయన యిచ్ఛయింప లేదు (2 పేతురు 3:9); గనుక మన పక్షముగా శ్రమ అనుభవించడానికి గాను ఆయన తన కుమారుని పంపాడు. క్రీస్తు సిలువలో మృతిపొందినప్పుడు, నా–మరియు నీ పాపము యొక్క శిక్షను ఆయన తనమీద వేసికొన్న వాస్తవాన్ని నేను విశ్వాసంతో అంగీకరిస్తాను.

> ... లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపములనిమిత్తము మృతిపొందెను (1 కొరింథీ. 15:3).
>
> ఎందుకనగా మనమాయనయందు [క్రీస్తునందు] దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను [యేసును] మన కోసము పాపముగా చేసెను (2 కొరింథీ. 5:21).
>
> మనమందరము గొర్రెలవలె త్రోవ తప్పిపోతిమి మనలో ప్రతివాడును తనకిష్టమైన త్రోవకు తొలిగెను యెహోవా మన యందరి దోషమును ఆయనమీద మోపెను (యెషయా 53:6).

యేసు కేవలం మానవుడే అయ్యున్నట్టయితే, పరిపూర్ణుడైన మానవుడే అయ్యున్నా కూడా, ఆయన మరణము పాపమునకు ప్రాయఃచిత్తము ఎన్నడును జరిగించలేక యుండేదే. మానవాళి పాప భారమంతటిని తనమీద వహించగలవాడు పాపరహితుడైన దేవుని కుమారుడే. కాలక్రమంలో అనేకమంది మత నాయకులు వచ్చారు, కాని రక్షకుడు మాత్రం ఒక్కడే. ఆయన యేసుక్రీస్తు. "నేనే మార్గమును, సత్యమును, జీవమును; నా ద్వారానే తప్ప యెవడును తండ్రి యొద్దకు రాడు" అని ప్రభువైన యేసు సెలవిచ్చాడు (యోహాను 14:6).[8]

నీవు రక్షింపబడకముందు, ప్రాముఖ్యమైన ఈ సత్యాలను నీవు అంగీకరించి తీరాలి: (1) యేసు సజీవుడైన దేవుని కుమారుడు.[9] (2) క్రీస్తు నీ కొరకు సిలువలో మరణించాడు. (3) నిన్ను నీవు రక్షించుకోలేవు; క్రీస్తు యొక్క బలి యాగమువలన మాత్రమే నీవు రక్షింపబడగలవు.

## ముగింపు

నీవు ఎంత విద్యావంతుడవో లేక విద్యా విహీనుడవో, ఎంత ధనవంతుడవో ఎంతటి దరిద్రుడవో, ఎంత రమణీయమైన లేక వికారమైన వ్యక్తిగా నిన్ను నీవు తలంచుకుంటావో. నీ చర్మం నలుపుగా ఉన్నా, తెలుపుగా ఉన్నా, (మానవ ప్రమాణాల ప్రకారం) నీవు ఎంత విజయశాలివో లేక ఓడిపోయినవాడివో – వ్యత్యాసమేమీ లేకుండ దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడు. ఆయన నిన్ను ఎంతగా ప్రేమించాడంటే – తన కుమారుని నీ కొరకు మరణించేలా అప్పగించాడు. సిలువపై క్రీస్తు మరణాన్ని గూర్చియు, ఆయన పునరుత్థాన

సందేశాన్ని గూర్చియు నీవు యింతకు ముందు పఠించనిచో యిప్పుడు చదువకోరవచ్చు (మత్తయి 26–28; మార్కు 14–16; లూకా 22–24; యోహాను 18–21).

"నన్ను ప్రేమించి, నా కొరకు తన్ను తాను అప్పగించుకొనిన దేవుని కుమారుని యందలి విశ్వాసమువలన జీవించుచున్నాను" అని పౌలు వ్రాశాడు (గలతీ. 2:20బి). ఈ మాటలు నోటితో పెద్దగా చెప్పు: "ప్రభువైన యేసు నన్ను ప్రేమించి, నా కొరకు తన్ను తాను అప్పగించుకొన్నాడు." ఆ మాటలను చవి చూడు. అవి నిజంగా సత్యమైనవి!

---

సూచనలు

[1]ఉదాహరణకు, ఒక మనుష్యుడు భయంకరమైన నేరం చేసినట్లయితే, అతని కుమారులు దానికి సంబంధించిన అవమానాన్ని భరిస్తారు గాని (ఆ క్రియ యొక్క ఫలితం) అతడు మాత్రమే చెరసాలకు వెళ్లవలసి యుంటుంది – ఆ నేరం కొరకు (అతడు మాత్రమే దోషియై యుంటాడు). [2]యూదుల పిల్లవాడు అతని బార్ మిజ్వా సంతర్పణ పదమూడవ జన్మ దినాన జరుపుకుంటాడు ("bar mitzvah" అంటే "ఆజ్ఞయొక్క పుత్రుడు" [లేక ధర్మశాస్త్రం] పన్నెండవ ఏట ప్రభువు పస్కాకు వెళ్లాడు (లూకా 2:41, 42). [3]ఒత్తి పలికింది నాది. [4]ఆయా తర్జుమాలలో పలురకాలైన గ్రీకు పదాలు "అతిక్రమము" అని తర్జుమా చేశాయి, కాని నేను మాత్రం గలతీ. 3:19లో ఉపయోగింపబడిన గ్రీకు పదాన్ని సూచిస్తున్నాను. [5]రోమా 7:19, 20 చూడు. [6]పాపానికి మరో పర్యాయ పదం – "చట్టము లేమి" (1 యోహాను 3:4ను నవీన తర్జుమాలో చూడు) ఈ మాటకు అర్థం "దేవుని చట్టానికి వ్యతిరేకంగా చేయడం" అని. దుష్టత్వము, అవిధేయత అనే పర్యాయ పదాలున్నా, నేను మాత్రం, "పాపము," "అతిక్రమము," మరియు "అక్రమము" అనే పదాలను పాపాన్ని ఉదహరించడానికి ఎన్నుకున్నాను. [7]దేవుని సంపూర్ణంగా అర్థం చేసికోవాలంటే, మనం దైవమైయుండాలి. [8]పెద్ద అక్షరాలను ఉపయోగించి చూపిన ఉద్ఘాటన ఆది భాషలో ఉంది. [9]ప్రభువు యొక్క పునరుత్థానమందలి విశ్వాసము యిందులో చేర్చబడుతుంది (రోమా 10:9 చూడు). పునరుత్థానం గురించి చర్చించడానికి స్థలం చాలదు. అదే బహు ఉత్సాహభరితమైన పఠనమైయుంటుంది. ప్రభువైన యేసు యొక్క దేవత్వాన్ని గూర్చి నీకు నమ్మకం కలుగకుంటే, ఈ ప్రాముఖ్యమైన అంశాన్ని నీవు చదువ గోరవచ్చు. నీవు అలా చేయకపోతే, "నమ్మికకు సవాలు" అనే వ్యాసాన్ని చదువు. ఈ పుస్తకాన్ని నీ కిచ్చిన వానితో ఈ అంశాన్ని గూర్చి చర్చించు. ప్రభువైన యేసును గూర్చి బైబిలు ఏమి చెప్పుతుందో తెలిసికొనవలసిన అవసరం నీకు ఉండవచ్చు (యోహాను 20:30, 31 చూడు). క్రీస్తునందు నీ విశ్వాసాన్ని బలపరచుకొనడానికి గాను, క్రొత్త నిబంధనలోని మొదటి నాలుగు పుస్తకాలను చదవడంలో ఎంత వీలుంటే అంత కాలాన్ని గడుపు – అవి ప్రభువు యొక్క జీవితాన్ని గూర్చి ఎక్కువగా తెలుపుతాయి.